తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
29 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :


## వేణు విద్యా ఆసుపత్రిలో..

# వైద్యం మిద్యా

### గర్భం వచ్చిందని వెళ్లగా గర్భ నిరోధక మాత్రలు ఇచ్చిన డాక్టర్

## ఇంతకీ డాక్టర్ చదివిందా..

**నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 28,జనంసాక్షి:**
నల్లగొండ జిల్లా గిరికబాయి గూడెంకు చెందిన కాకురాళ్ల కిరణ్మయి గర్భధారణ నిర్ధారణ అనంతరం నల్లగొండలోని వేణు విద్య మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించారు.బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం, గర్భం సురక్షితంగా కొనసాగేందుకు అవసరమైన చికిత్స ఇవ్వాల్సిన సమయంలో, సంబంధిత డాక్టర్ విద్యా భార్గవి మిగతా 2లో









## 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

**చింతపల్లి, ఏప్రిల్ 28(జనంసాక్షి)**
చింతపల్లి మండలం విరాట్ నగర్ కాలనీ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నాగిళ్ల శ్రీకాంత్ తండ్రి నరసింహ అప్పారెడ్డిపల్లి గ్రామం మాడుగుల మండలం రంగారెడ్డి జిల్లా అనే వ్యక్తి అక్రమంగా 40 బస్తాలు సుమారు 20 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తన యొక్క అశోక్ లే లాండ్ ట్రాలీ లో అన్నెబోయినపల్లి మరియు పరిసర గ్రామాల్లో లోడు వేసుకొని వెళు తుండగా విరాట్ నగర్ స్టేజి వద్ద ఎస్సై సిబ్బందితో కలిసి అట్టి వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు. చేశామని ఎస్సై రామ్మూర్తి తెలిపారు..




## పదో తరగతి విద్యార్థుల నిరీక్షణకు తెర

### రేపు మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు విడుదల!

**చండూరు, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**
పదో తరగతి పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఫలితాలను రేపు మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో అధికారికంగా ఫలితాలను విడుదల చేయనున్నారు.ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ప్రారంభమై ఏప్రిల్ 16 వరకు కొనసాగాయి. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5 లక్షల 28 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 5.17 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఉండగా, సుమారు 10 వేల మందికి పైగా సప్లిమెంటరీ విద్యార్థులు పరీక్షలు రాశారు.ఈ ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా గారు సంయుక్తంగా విడుదల చేయనున్నారు.ఫలితాలు విడుదలైన వెంటనే విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ ర్యాంకులను మరియు మార్కులను చెక్ చేసుకోవచ్చు.




### అంతా నాదే రాజ్యం.. పేరుకే మీరు..

# పెత్తనమంతా నాదే..?

- దాన్యం కొనుగోలు కేంద్రాన్ని నడిపేది ఎవరు.. సిబ్బంది.. ఆ..మండల సమైక్య సభ్యుల??
- చెప్పినట్లు వినకపోతే మండల సమైక్య లో నుంచి తొలగిస్తా??
- ఓబిల పై బహిరంగ బెదిరింపులకు దిగిన ఓ మహిళా సిబ్బంది ...?
- ఓబి మార్పు జరగకుండా అడ్డుపడుతున్న సిబ్బంది ఎవరు?

**మర్రిగూడ, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**
పేరుకే మహిళా సాధికారికత.. మహిళల అభివృద్ధికి పాటు పడవలసిన చోటే అడుగడుగున మహిళలకు అవమానాలు, మహిళలను చైతన్యపరిచి స్వయం ఉపాధి పైపు అభివృద్ధి పరచవలసిన సిబ్బందే మహిళల సాధి కారికతకు అడ్డుపడుతున్న మండల మహిళా సమైక్య సిబ్బంది.. “అంతా తనదే రాజ్యం” అన్నట్లుగా మండల సమైక్యలో ఒక మహిళ సిబ్బంది మహిళలను అడుగడుగునా అవమానపరుస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు మండల వ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తుంది. మిగతా 2లో




# నిబంధనలకు పాతర

## బాటిళ్లు, టిన్లలో యథేచ్ఛగా పెట్రోల్ విక్రయాలు

### అక్రమ నిల్వలపై ఎస్పీ రోహిత్ రాజు సీరియస్.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక





**కొత్తగూడెం జనంసాక్షి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెట్రోల్ సెగలు ఆకాశాన్ని అంటుతున్నా యి. జిల్లా కేంద్రంలో ఇంధన కొరత వాహన దారులను బెంబేలెత్తిస్తోం ది. బంకుల వద్ద కిలో మీటర్ల మేర క్యూలైన్లు కనిపిస్తుంటే.. మరికొన్ని చోట్ల ‘నోస్టాక్’ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమ నిల్వలకు తెరలేపారు. ఎస్పీ హెచ్చరికలను సైతం బేఖాతరు చేస్తూ బాటిళ్లు, టిన్లలో పెట్రోల్ నింపుకుంటూ వెళ్తున్న పరిస్థితి. కొత్తగూడెంలో పెట్రోల్ కష్టాలు పీక్స్‌కు చేరాయి. తెల్లవారుజాము నుంచే పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులు బారులు తీరుతున్నారు. గంటల తరబడి వేచి చూసినా చుక్క ఆయిల్ దొరకని పరిస్థితి నెలకొంది. మెజారిటీ బంకుల్లో మిగతా 2లో

# అంతా నాదే రాజ్యం.. పేరుకే మీరు.. పెత్తనమంతా నాదే..?

"అంతా నాదే రాజ్యం.. పేరుకే మీరు నేను చెప్పినట్లు వినకపోతే మండల సమైక్య కమిటీ లో నుంచి తొలగిస్తా నాని ఓబీలను బహిరంగంగా బెదిరిస్తున్న ఓ మహిళా సిబ్బంది..

ధాన్యం కొనుగోలు కేంద్రం నా కనుసందుల్లో నడవాలని లేకుంటే మీ అంత చూస్తానని నన్ను ఎవరు ఏమి చేయలేరు అంతా నాదే రాజ్యం అని ఓబీలను బెదిరిస్తున్న ఒక మహిళ సిబ్బంది.ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాణకు మండల మహిళా సమైక్య సభ్యులు 50 వేల రూపాయలు బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసిన డబ్బులు 27,000 ఖర్చు అవ్వగా మిగిలిన 23,000 తనకి ఇవ్వాలని ఆ మహిళా సిబ్బంది మహిళా మండల సమైక్య కోశాధికారిణి సోమవారం తీవ్రంగా ఇబ్బందులకు గురి చేసినట్లు.... మండల సమైక్య కార్యాలయంలో కోశాధికారిని బెదిరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మర్రిగూడ మండల సమైక్యలో తనదే ఆధిపత్యం అన్నట్లుగా వ్యవహరించిన సిబ్బంది తీరుపై మండల వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వినబడుతున్నాయి. మర్రిగూడ దాన్యం కొనుగోలు కేంద్రం మండల సమైక్య సభ్యుల చేత నిర్వహించబడుతుంది. కానీ తనకు సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రం విషయంలో జోక్యం చేసుకోవడం పట్ల మహిళా సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రం విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలన్న అది మండల మహిళా సమైక్య ది మాత్రమే తుది నిర్ణయం కానీ మార్కెటింగ్ కమిటీలో నేను కూడా నెంబర్ నని ఓబీలు నేను చెప్పినట్లువినాలని హుకుం జారీ చేసినట్లు తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి.

ఇటు మండల సమైక్యలోను అటు మార్కెటింగ్ లో గత రెండు మూడు సంవత్సరాల నుంచి డబల్ జీతాలు తీసుకున్నట్లు మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి.ఓబీ మార్పు జరగకుండా అడ్డుపడుతున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని,గతంలో జరిగిన లావాదేవీలపై కూడా పూర్తిస్థాయిలో జిల్లా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకొని మహిళ సాధికారతకు పాటుపడవలసిందిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# నిబంధనలకు పాతర

## బాటిళ్లు, టిన్లలో యథేచ్ఛగా పెట్రోల్ విక్రయాలు

స్టాక్ అయిపోవడంతో 'నో స్టాక్' బోర్డులు వేలాడుతున్నాయి. ఒకవైపు వాహనదారులు చుక్క పెట్రోల్ కోసంఅల్లాడుతుంటే.. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు సాగుతున్నాయి. బాటిళ్లు, 20 లీటర్ల క్యాన్లు, టిన్లలో యథేచ్ఛగా ఆయిల్ నింపుతున్నారు బంక్ సిబ్బంది. కేవలం వాహనాల్లోనే నింపాలన్న నిబంధనను తుంగలో తొక్కి, భారీగా నిల్వ చేసేందుకు సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ అక్రమ విక్రయాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సీరియస్ అయ్యారు. నిబంధనలు ఉల్లంఘించి బాటిళ్లలో, క్యాన్లలో పెట్రోల్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా నిల్వ చేసే వారిపై నిఘా పెట్టాలని అధికారులను ఆదేశించారు.

# వేణు విద్యా ఆసుపత్రిలో..వైద్యం మిద్యా

గర్భ నిరోధక మాత్రలు సూచించడమే కాకుండా ప్రిస్క్రిప్షన్ రాయడం జరిగింది.ఈ ఘటనతో గర్భానికి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మూడు నెలలుగా అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ, సరైన వైద్య సేవలు అందలేదని వారు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో డాక్టర్ వైద్య విధానం, అర్హతలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అదే సమయంలో, ప్రభుత్వ సేవలో ఉన్న వైద్యురాలు ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్నారనే అంశం కూడా చర్చనీయాంశమైంది.ఆ డాక్టర్ ఎవరో కాదు విద్య భార్గవి.. అసలు ఎవరి డాక్టర్ విద్య భార్గవి:నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న కానీ ఆమెకు ప్రయివేటు ఆసుపత్రి కూడా ఉంది.ఆమె రెండు చేతుల సంపాదనే లక్ష్యం తో పని చేస్తున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.వాస్తవానికి ఈమె అటు ప్రభుత్వ డాక్టర్ గా చలామణి అవుతూ ప్రయివేటు గా ట్రీట్మెంట్ చేస్తుంది మరి అధికారులకు ఇది కనిపించడం లేదా లేక ఆమె వద్ద నుండి అధికారులకు పెద్ద ఎత్తున తాయిలాలు అందుతున్నాయని అందుకే మౌనం గా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**మనుషులను అన్నాక తప్పులు చేయమా:గర్భవతి భర్త సైదులు..**

ఇదే విషయం పైన డాక్టర్ విద్యా భార్గవి ని ఇలాంటి మందులు రాయడం ఏంటి అని ప్రశ్నిచగా మనుషులు అన్నాక తప్పు చేయమా అనుకోకుండా ఒకరికి రాయబోయి మీకు రాసిన అని నేను లీగల్ గా వెళ్తా అని పొగరుగా సమాధానం చెప్పింది అని అలాగే మరి ప్రాణం పోతే ఎలా అంటే సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోయారు అని తెలిపారు. ఇదే విషయమై వన్ టౌన్ లో పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.జిల్లా వైద్య శాఖ అధికారికి అలాగే డ్రగ్స్ అధికారికి పిర్యాదు చేస్తానని తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, నిజానిజాలు వెలికితీసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అధికారిక వివరాలు, వైద్యుల స్పందన కోసం ఎదురుచూపులు చూస్తున్నారు మరి అధికారులు బాధితులకు బాసట గా నిలుస్తారా లేక తప్పుడు ప్రిస్క్రిప్షన్ రాసిన డాక్టర్ కి వంత పడుతారా ప్రయివేటు ఆసుపత్రులు పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో జీతాలు తీసుకుంటూ ఉన్న వారి మీద కలెక్టర్ చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.

**మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకునేనా:**

ఈ వేణు విద్యా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా 5 అంతస్తులు నిర్మాణం చేసినట్లు స్పష్టం గా కనిపిస్తుంది అలాగే సీసీ రోడ్డు ను కబ్జా చేసి మరీ నిర్మణాలు చేసినట్లు ఉంది మరి మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే.



# బాలలు డ్రగ్స్ వైఫ్ వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలి

## ఎస్సై రావుల నాగరాజు

**నూతనకల్ ఏప్రిల్28(జనంసాక్షి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన సందర్భంగా నూతనకల్ పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రవాణా వాహనాలను బస్సులు ఆటోలు ట్రాన్స్పోర్ట్ ఇతర వాహనాలను తనిఖీ చేశారు ఈ తనిఖీలలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను ఎవరైనా తరలిస్తున్నారా అని నిగా ఉంచారు అనంతరం స్థానిక ప్రజలకు ఎస్ఐ అవగాహన కల్పించారు ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి పీడిస్తున్నదని దీని బారి నుండి మన పిల్లలను యువతను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని ఎస్సై నాగరాజు తెలిపారు డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా జరగకుండా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిందని దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.



# బాలికల భవిష్యత్తుకు కిశోర వికాసం

## సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

బాలికలకు ఆత్మవిశ్వాసం ధైర్యమే సరైన నిర్ణయమని సమాజంలో రక్షణ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన కిశోర బాలికల భద్రత రక్షణ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ 14-18 సంవత్సరాల లోపు బాలికలకు వారి తల్లిదండ్రులకు కిశోర బాలికల్లో జరిగే శారీరక మార్పుల గురించి సోషల్ మీడియా యొక్క ప్రభావం వాటి దుష్పరిణామాలు, బాల్య వివాహాలు, హెల్ప్ లైన్, విద్యా ప్రాముఖ్యత గురించి వివరంగా వివరించారు. అనాధ పిల్లలకు ఎలాంటి ఎంట్రేన్స్ లేకుండా దుర్గాబాయి దేశ్ ముఖ్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత అడ్మీషన్ల గురించి, మిషన్ వాత్సల్ల పథకం గురించి తెలిపారు. కిశోర బాలికలందరూ సంఘాలుగా ఏర్పడాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ యం.డి. ఖతీజా, ఏపిఎం వి. యాదయ్య, అంగన్వాడీ సూపర్ వైజర్స్, సిసిలు, విఓఏలు, అంగన్వాడీ టీచర్లు,ఆశావర్కర్లు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

# మధుసూదన్ పార్థివ దేహానికి నివాళులర్పించి, పాడే మోసిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**జనం సాక్షి, మిర్యాలగూడ:**



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అ మధుసూదన్ నిన్న రాత్రి హైదరాబాద్‌లో గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూయడం తీవ్ర విషాదానికి గురిచేసింది అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు . ఆయన మృతి రాజకీయ వర్గాల్లోనే కాకుండా పరిచయ వర్గాలన్నింటిలోనూ అపార లోటు అన్నారు మంగళవారం మధుసూదన్ మృత దేహాన్ని మిర్యాలగూడ అశోక్ నగర్‌లోని వారి నివాసానికి తీసుకురాగా, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి,ఃఖీూ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ తో కలిసి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పమాల అర్పించి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మనో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం అంతిమ సంస్కార యాత్రలో పాల్గొన్న ఆయన, కుమారుడు సిద్దార్థ లు మధు సూదన్ పాడే మోసారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగార్జున చారి, రాంబో శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ కౌన్సిలర్లు కార్యకర్తలు మరియు మధుసూదన్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# కిషోర బాలికలకు అవగాహన సదస్సు

**చింతపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** చింతపల్లి మండలం వర్కాల గ్రామం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు పోషణ మాసం సందర్భంగా కిషోర బాలికలకు అవగాహన సదస్సును అంగన్వాడి టీచర్ పుణ్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని, అత్యధిక పోషక విలువలు కలిగిన ఆహారాలను తీసు కోవాలని, ఆకుకూరలు, పండ్లు,పాలు, పీచు పదార్థాలు,ఐరన్ సంబంధిత ఆహార పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని, రక్తహీనతకు గురికాకుండా, ఉషకాహార లోపాన్ని గురికాకుండా ఆరోగ్యంగా ఉంటూ చదువుతూ చక్కటి శ్రద్ధతో చదువుకోవాలని బాలికలు అన్ని రంగాల్లో అగ్రస్థానం పొందాలని, సత్ప్రవర్తంతో చదువు పట్ల శ్రద్ధ చూపుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గీత, శారద, తదితరులు పాల్గొన్నారు.



# ఇంధన సంక్షోభం

## ○పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారుల పడిగాపులు..!

## ○ పెట్రోల్ బంకుల్లో పానిక్ బయింగ్



**చండూరు, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

నల్లగొండ జిల్లా చండూరులో మంగళవారం తీవ్ర ఇంధన కొరత నెలకొంది. పెట్రోల్, డీజిల్ కోసం వాహనదారులు బంకుల వద్ద గంటల తరబడి బారులు తీరారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో మాదిరిగానే, చండూరులో కూడా చాలా బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమివ్వడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బ్లాక్ మార్కెట్ దందా ఇంధన కొరతను ఆసరాగా చేసుకుని, కొందరు అక్రమార్కులు బ్లాక్ మార్కెట్లో పెట్రోల్, డీజిల్‌ను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అత్యవసర అవసరాల కోసం వాహనదారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ డబ్బు చెల్లించి ఇంధనాన్ని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. చమురు సంస్థల సరఫరాలో తీవ్ర జాప్యం జరగడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని పెట్రోల్ బంక్ డీలర్లు వాపోతున్నారు. ముందుగా డబ్బులు చెల్లించి ఇండెంట్ పెట్టినప్పటికీ, ట్యాంకర్లు సకాలంలో రావడం లేదని, దీనివల్ల తమకు వ్యాపారంతో పాటు నిర్వహణ ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇంధన కొరత నిత్యావసర సరుకుల రవాణాపై ప్రభావం చూపి, ధరలు పెరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, ఇంధన సరఫరాను క్రమబద్ధీకరించాలని, బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ పరిస్థితిపై మీకు తెలియాల్సిన ఈ సమస్య కేవలం చండూరుకే పరిమితం కాకుండా, ప్రస్తుత రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అప్పుడప్పుడు చర్చనీయాంశమవుతోంది. ఈ గందరగోళానికి గల ప్రధాన కారణాలను పరిశీలిస్తే పెట్రోల్ బంకుల డీలర్లకు కొత్త క్రెడిట్ నిబంధనలు చమురు సంస్థలు ఇటీవల డీలర్ల కోసం కఠినమైన క్రెడిట్ నిబంధనలను అమలు చేస్తున్నాయి. దీనివల్ల డీలర్లు నగదు చెల్లించిన తర్వాత కూడా స్టాక్ సకాలంలో అందడం లేదని, ఇది సరఫరా గొలుసులో అంతరాయానికి దారితీస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. స్టాక్ లేదు" అనే వార్తలు బయటకు రాగానే, భవిష్యత్తులో ఇంధనం దొరకదేమోననే భయంతో వాహనదారులు సాధారణం కంటే ఎక్కువగా ఇంధనాన్ని నింపుకుంటున్నారు. దీనినే 'పానిక్ బయింగ్' అంటారు. దీనివల్ల బంకుల్లో ఉన్న స్టాక్ ఒక్కసారిగా అయిపోతోంది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పందిస్తూ, రాష్ట్రంలో ఇంధన నిల్వలకు ఎలాంటి కొరత లేదని, కేవలం సరఫరాలో తలెత్తిన చిన్నపాటి అంతరాయాల వల్ల మాత్రమే ఇలా జరుగుతోందని స్పష్టం చేస్తున్నాయి. ప్రజలు భయాందోళనకు గురికావద్దని కోరుతున్నాయి. ఈ పరిస్థితి సుదీర్ఘకాలం కొనసాగితే, రవాణా ఖర్చులు పెరిగి పాలు, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువుల ధరలపై ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం సరఫరా గొలుసును వేగవంతం చేయడం ఇప్పుడు చాలా కీలకం. ప్రస్తుతం ఇంధన సరఫరాలో జరుగుతున్న ఈ జాప్యం పట్ల ప్రభుత్వం స్పందించి, చమురు కంపెనీలతో సమన్వయం చేసుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించాల్సి ఉంది. వాహనదారులు కూడా ఆందోళన చెంది అధిక మొత్తంలో ఇంధనం నింపుకోకుండా ఉంటే, పరిస్థితి త్వరగా అదుపులోకి వస్తుంది.



## వేసవిలో ఉపాధి హామీ కార్మికులు జాగ్రత్తలు తప్పనిసరి

## సీతారాంపురం సర్పంచ్ అనిత

**పినపాక, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

మండుతున్న ఎండల నేపథ్యంలో ఉపాధి హామీ కార్మికులు తప్పనిసరిగా రక్షణ చర్యలు పాటించాలని సీతారాంపురం గ్రామ సర్పంచ్ అనిత సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన సందర్భంగా ఆమె కార్మికులతో మాట్లాడారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు ఉదయం త్వరగా పనులు ప్రారంభించి, మధ్యాహ్నం ఎండ తీవ్రంగా ఉన్న సమయంలో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. పని చేసే సమయంలో తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం, తరచుగా నీరు తాగడం, ఓఆర్ఎస్ వంటి ద్రావణాలు ఉపయోగించడం ద్వారా వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. అలాగే పనిస్థలాల్లో తాగునీరు, నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎండ వల్ల అస్వస్థతకు గురైనట్లయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని కార్మికులకు సూచించారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ అనిత పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీ ఉపేందర్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

### అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### ఎస్సై రావుల నాగరాజు





**నూతనకల్ ఏప్రిల్ 28 (జనంసాక్షి ):**

ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు గుండ్ల సింగారం ఎడవల్లి రెవిన్యూ పరిధిలోని పాలేరు వాగులో నీలం అరుణ్ కుమార్ పాతర్ల పహాడ్ గ్రామస్తుడు రెండవది వీరమల్ల భాను నూతనకల్ గ్రామస్తుడి ట్రాక్టర్లు కేసు నమోదు చేసి సిజ్ చేయడం జరిగింది ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగరాజు అన్నారు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు గడ్డి దగ్ధం

**వలిగొండ, ఏప్రిల్ 28 (జనం సాక్షి)**

మండలంలో ని తుర్కపల్లి గ్రామ శివారులో గడ్డి లోడ్ తో వెళ్తున్న డీసీఎం వాహనానికి విద్యుత్ తీగలు తగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగి డీసీఎం లోని గడ్డి కట్టలకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసిన ఫలితం లేకపోవడంతో డీసీఎం లోని గడ్డి లోడ్ మొత్తం తగలబడిపోయింది. ఈ సంఘటనతో రైతు కన్నీరు అయ్యాడు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ ప్రకటనలు కాగితాలకే పరిమితం

# మాడుగులపల్లిలో పెట్రోల్, డీజిల్ కరువు

### ○ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు ○అర్ధరాత్రి నుంచే క్యూ లైన్లలో వాహనదారులు

### ○ తీవ్ర ఇబ్బందుల్లో సామాన్యులు, రైతులు





**మాడుగులపల్లి, ఏప్రిల్ 28( జనంసాక్షి):**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలకు ఎలాంటి కొరత లేదని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం ఉన్నతాధికారులు ఒకవైపు ప్రకటనలు జారీ చేస్తుంటే, మాడుగులపల్లి మండల కేంద్రంలో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది మండల కేంద్రంలోని పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండటంతో సామాన్య ప్రజలు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని ఏదైనా ఒక బంకులో స్టాక్ ఉందని తెలియగానే వినియోగదారులు అక్కడికి పరుగులు తీస్తున్నారు. ఇంధనం కోసం అర్ధరాత్రి నుంచే వాహనదారులు క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తెల్లవారేసరికి వందలాది వాహనాలతో బంకుల వద్ద కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నారు గంటల తరబడి వేచి చూసినా చివరకు తమ వరకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో వినియోగదారులు తీవ్ర నిరాశకు, అసహనానికి గురవుతున్నారు

వ్యవసాయ పనుల కోసం డీజిల్ అవసరమున్న రైతులు బంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు అధికారులు కొరత లేదని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో బంకు యాజమాన్యాలు స్టాక్ లేదని చెప్పడం వెనుక ఏదైనా మతలబు ఉందా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి కృత్రిమ కొరత ఏర్పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలో ఇంధన సరఫరా అస్తవ్యస్తంగా మారుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మాడుగులపల్లి మండల కేంద్రంలోని బంకులకు నిరంతరాయంగా పెట్రోల్, డీజిల్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, కృత్రిమ కొరత లేకుండా పర్యవేక్షించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**

అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురు స్వామి, ఎడవెల్లి శ్రీదేవి, సత్యనారాయణ రెడ్డి, సట్టు విజయ నిర్మల నాగరాజు, బుడగబోయిన రామకృష్ణ, పంగ శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఎంపికకై ఇంటర్వ్యూలు



**కనగల్లు, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** 2025-2026 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కనగల్లు ఎంపీడీవో కార్యాలయం లో నేడు నిర్వహించే రుణాల ఎంపిక ఇంటర్వ్యూలకు సకాలం లో హాజరు కావాలని ఎంపీడీవో ఏ.వేద రక్షిత మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు ట్రాన్స్పోర్ట్ సెక్టార్ బెనిఫిషరీస్ స్కీం కింద (మూడు చక్రాల ప్యాసింజర్ ఎలక్ట్రికల్ వాహనాలు, మూడు చక్రాల గూడ్స్ ఎలక్ట్రికల్ వాహనాలు) కై దరఖాస్తు చేసు కున్న వారికి ఇంటర్వ్యూలు ఉంటాయని, ఈనెల 30న ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (రెండు చక్రాల ఎలక్ట్రికల్ వాహన ములు, వ్యవసాయ ఆధారిత, సోలార్ యూనివర్సల్ పంప్ సెట్స్, డైరీ) స్కీముల కింద దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలు ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు జరుగుతాయని ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్లైన్ లో చేసిన కాపీతో పాటు అర్హత కలిగిన ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ కాపీ సెట్స్ (ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల, ఆదాయ మరియు ఇతర ధ్రువకరణ పత్రాలు) తీసుకొని రావాలని కోరారు. ఇంటర్వ్యూలో మండల స్థాయి కమిటీతో పటు ఎస్సీ కార్పొరేషన్, డి ఆర్ డి ఎ అధికారులు, మరియు యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కనగల్ , నల్గొండ బ్రాంచ్ మేనేజర్లు ఇంటర్వ్యూలో పాల్గొంటారని ఆమె తెలియజేశారు.

# కు.ని ఆపరేషన్లలో సెంచరీతో బూర్గంపహాడ్ సీ హెచ్ సి రికార్డు

## సూపరింటెండెంట్ చొరవతో 100 కు. ని ఆపరేషన్లు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 28 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో సెంచరీతో రికార్డు సాధించింది. గత ఏడాది కాలంలో వంద కుటుంబ నియంత్రణ (ట్యూబెక్టమీ) శస్త్ర చికిత్సలు నిర్వహించి ఆసుపత్రి అరుదైన రికార్డు సాధించింది. 14 నుంచి 15 ఏళ్లుగా ఆపరేషన్ థియేటర్ లేక పోవడంతో ఆసుపత్రి ప్రాథమిక వైద్య సేవలకే పరిమితమైంది. అప్పటి కలెక్టర్ జితేష్ వి పాటిల్ నిధులు మంజూరు చేయడంతో పాత ఆపరేషన్ థియేటర్ను పునరుద్ధరించి అవసరమైన పరికరాలు, శస్త్రచికిత్స సామాగ్రి సమకూర్చి తిరిగి ప్రారంభించారు. ఎమ్మెల్యే సూచన మేరకు డీసీహెచ్ఎస్ రవిబాబు ప్రత్యేక చొరవతో స్పెషాలిటీ సేవల్లో భాగంగా గైనకాలజిస్ట్ ను నియమించారు. ఆపరేషన్ థియేటర్ ప్రారంభమైన ఏడాది వ్యవధిలో వంద కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు విజయవంతం పూర్తిచేసి బూర్గంపహాడ్ సీహెచ్సీ అరుదైన రికార్డు సాధించింది. సీహెచ్సీ సూపరింటెండెంట్ శిశువైద్య నిపుణులు ముక్కంటేశ్వరరావు ప్రత్యేక చొరవతో గైనకాలజిస్ట్ అనూష లక్ష్మి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించి సేవలను మరింత విస్తృతం చేశారు. ఈ ఆసుపత్రిలో త్వరలో స్కానింగ్ సేవలు సైతం అందుబాటులోకి తీసుకురానున్నట్లు డీసీహెచ్ఎస్ తెలిపారు. ఆపరేషన్ థియేటర్ ఇన్చార్జ్ నర్సింగ్ అధికారిణి పద్మ, జ్యోతి, కరుణశ్రీ, అనురాధ, రాజకుమారి, అనూష, నీలమ్మ, కవితలు రోగులకు 24 గంటల పాటు వైద్యసేవలు అందిస్తూ విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. 100 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసి రికార్డు సాధించడం పట్ల డీసీహెచ్ఎస్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వర రావు, గైనకాలజిస్ట్ అనూష లక్ష్మి, వైద్యసిబ్బంది పనితీరును ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

# పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరతను నివారించాలి

## సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ)




**టేకులపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** జిల్లాలో పెట్రోల్ డీజిల్ కొరతతో రైతాంగం, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పెట్రోలు డీజిల్ కృత్రిమ కొరతను డీలర్లు సృష్టిస్తున్నట్లు ప్రచారం జరుగుతుందని, ఇట్టి ప్రచారంపై నిజ నిజాలను నిగ్గు తెల్చి జిల్లా యంత్రాంగం కొరత లేకుండా పెట్రోల్ డీజిల్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ ) టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారత్ పెట్రోలు బంకు వద్ద నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం పెట్రోల్ డీజిల్ పై లీటర్ కు 30 రూపాయలు పెంచుతున్నట్లు అందువల్లనే డీలర్లే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రసారం జరుగుతుందని ఇట్టి ప్రచారంపై అధికారి అంతరాంగం స్పష్టత ఇచ్చి కొరత లేకుండా పెట్రోల్ డీజిల్ను సరఫరా చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని వారు అన్నారు.రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ కొరత లేదని సరిపడా ఉందని అధికారులు చెబుతున్నారని కానీ, బంకులు నోస్టాకు బోర్డులతో దర్శనమిస్తున్నాయని వారు అన్నారు. చిల్లరగా అమ్మే వారికి క్యాన్లలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు, బంకులో నో స్టాక్ బోర్డు రోడ్ల మీద చిల్లర దుకాణాలలో లీటరు 150 కి పైనే అమ్మకాలు జరుపుతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి,పెట్రోల్ కృత్రిమ కొరతను నివారించి రైతాంగానికి, వాహనదారులకి న్యాయం జరిగేలా చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పెట్రోల్ బంకుల వద్ద నో స్టాకు బోర్డు లేకుండా చర్యలు తీసుకొని పెట్రోల్ డీజిల్ సరిపడ సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్జ, ఎట్టి నరసింహారావు, గుగులోతు రామచంద్, భానోతు వెంకటరాము,కొడెం రవి,బోడ మంగీలాల్, ఆంబోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి పిఆర్ ఓ మధుసూదన్

# సేవలు మరువలేనివి

## మధుసూదన్ సంతాప సభ లో టి జె ఎఫ్ నేతల




**ఖమ్మంఏప్రిల్ 28, (జనంసాక్షి) :** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ ఓ మధు సూదన్ సేవలు మరువలేనివని, పత్రిక రంగంలో జర్నలిస్టుగా మారగాని మధుసూదన్ తన కంటూ ఒక గుర్తింపు సంపాదించు కున్నారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం మారగాని మధుసూదన్ సంతాప సభ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో చిర్రా రవి, వెన్న బోయిన సాంబశివరావు లు మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో ఆంధ్రజ్యోతి బ్యూరో గా అదేవిధంగా వివిధ దినపత్రికలలో మధుసూదన్ పని చేశారని, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిఆర్ఓ ప్రస్తుతం విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. మధుసూదన్ మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటం వద్ద జర్నలిస్టులు పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని తెలియజేసి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, వనం నాగయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి విక్కీ గోపి, ఉపాధ్యక్షులు రేపాక యాదిగిరి , పులి శ్రీను, వర్కింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి , సహాయ కార్యదర్శి మూలా జీవన్ రెడ్డి, రోసి రెడ్డి, మోదుగు శ్రీధర్, ఆర్. కే. , ప్రసాద్, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీను, బోద పట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని మున్సిపాలిటీ కార్మికుల ర్యాలీ



**కల్లూరు ఏప్రిల్ 28(జనంసాక్షి)** కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 9 నెలలుగా నిలిచిపోయిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు వేము రాంబాబు మాట్లాడుతూ.. వెట్టిచాకిరీ చేస్తున్నా జీతాలు రాక కార్మికులు పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేయాలని కోరారు. మున్సిపాలిటీ కార్మికులసంఘ నాయకులు ఊడల కృష్ణమూర్తి ,వజీర్మియాలు మాట్లాడుతూ గత తొమ్మిది నెలలుగా వేతనాలు చెల్లించనందున మూడుసార్లు సబ్ కలెక్టర్, చైర్మన్, మున్సిపాలిటీ మేనేజర్,కు వినతి పత్రాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఏప్రిల్ చివరిలో ప్రత్యేక బడ్జెట్, లేదా మున్సిపాలిటీకి సమకూరిన ఆదాయం నుంచి , 15వ ఆర్థిక సంఘం, బడ్జెట్ నుంచివేతనాలు అందిస్తామని మూడుసార్లు కూడా హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. వేతనాలు అందక కుటుంబ భారం,ఇబ్బందికరంగా ఉందని తెలిపారు . వేతనాలు చెల్లించకపోతే రెండో తారీకు నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సంఘనాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, మణిరాజ్, సుధాకర్, చిన్న యశోద ,అంజలి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని వినతిపత్రాలు ఇచ్చినా కనికరించని ఐటిసి



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 28 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యానికి పలు మార్లు వినతిపత్రాలు ఇచ్చినా కనికరం లేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, ఎండీ.యా కూబ్ పాషా, బల్లెం నాగయ్యలు మండిపడ్డారు. మంగళవారం 34వ రోజుకు రిలేనిరాహారదీక్షలు చేరు కోవడంతో దీక్షలకు బీఆర్టీయూ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుందూరు పెద్దిరెడ్డి, ఐఎన్టీ యూసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పుర్లుగొండ వీరన్నలు కార్మికులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలపై ఎండను సైతం లెక్కచేయకుండా నెలరోజులకు పైగా దీక్షలు చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు యాజమాన్యం వ్యవహరిస్తుందని కార్మిక సమస్యలపై జేఏసీ పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా పట్టించు కోకుండా కాలయాపన చేస్తుందని.. మున్ముందు కార్మికుల ఆగ్రహానికి యాజమాన్యం గురికాకతప్పదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో పోరాటం ఉధృతం కానుందని హెచ్చరించారు. దీక్షలో జేఏసీ నాయకులు చుక్కపల్లి బాలాజీ, సూరిశెట్టి జగదీష్, కందాల వెంకటరెడ్డి, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# యుద్ధం పేరుతో పెట్రోల్ డీజిల్ కొరత సృష్టిస్తున్నారు

**అధికార యంత్రాంగం నిర్లక్ష్య ఫలితమే పెట్రోల్ డీజిల్ కొరత**

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్**



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 28 (జనంసాక్షి):** అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధాన్ని సాగుగా చూపి మన వ్యాపార సంస్థలు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ విమర్శించారు తిరుమలాయపాలెం మండలం లో కాకరవాయి బీరోలు పిండిప్రోలు తిరుమలాయపాలెం సుబ్లేడు మాదిరిపురం ఉన్నటువంటి పెట్రోల్ బంకుల్లో ఇంధన ఉన్నప్పటికీ నో స్టాక్ బోర్డులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు బ్లాక్ లో అమ్ముకునేందుకే పథకం ప్రకారమే వివరిస్తున్నారని వాహనదారులు ప్రయాణికులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఆరోపించారు ఆయా పెట్రోల్ బంకుల యజమాన్యాలు పెట్రోల్ డీజిల్ కొరత సృష్టిస్తున్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పెట్రోల్ డీజిల్ కొరత సృష్టించడం వల్ల వాహనదారులు ముఖ్యంగా ఆటోల్లో ప్రయాణించే గ్రామీణ ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నట్లు తెలిపారు ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు వెంటనే స్పందించి పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని ప్రయాణికులకు వాహనదారులకు అసౌకర్యం లేకుండా చూసి పెట్రోల్ బంకు యజమాన్యాల మీద చర్యలు తీసుకొని మండలం లో ఉన్నటువంటి బాధ్యత గల ప్రభుత్వ అధికారులు పెట్రోల్ బంకుల పై పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.

# కార్యకర్తలు సైదాంతిక అవగాహన కలిగి ఉండాలి

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**

**యువత,మహిళలు రాజకీయాల్లోకి రావాలి**

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 28:(జనం సాక్షి )**
మార్క్సిస్టు కార్యకర్తలు సైద్ధాంతిక అవగాహన కలిగి ఉండాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో పాలేరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలకు మంగళవారం స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ ను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించారు.స్టడీ సర్కిల్ కు ముఖ్య అతిథిగా హాజరైన తమ్మినేని ప్రసంగిస్తూ...ప్రతి మార్క్సిస్టు కార్యకర్త దేశ,అంతర్జాతీయ రాజకీయాలను నిరంతరం అధ్యయనం చేయాలని ప్రతి విషయంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మతోన్మాదులు అనేక రూపాలలో అబద్దాలు, దుష్ప్రచారాలు, మాయమటలతో కార్యకర్తలను మానసికంగా ఇబ్బంది పెట్టేందుకు ఎన్నో కుటిల ప్రయత్నాలు చేస్తుంటారని వాటన్నిటిని తిప్పి కొట్టాలంటే నిరంతర అధ్యయనం ముఖ్యమని తెలిపారు.సైద్ధాంతికంగా బలంగా ఉన్నప్పుడే ఎన్ని ఆటుపోట్లయినా ఎదుర్కోవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని యువత,మహిళలు రాజకీయాల్లోకి రావాలని,నిత్యం రాజకీయాలను పరిశీలించాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు.ఇరాన్ పట్ల అమెరికా,ఇజ్రాయెల్ వ్యవహరిస్తున్న తీరును చక్కగా వివరించారు.కార్యకర్తలు అడిగిన ప్రతి ప్రశ్నకు సరళమైన పద్ధతిలో సమాధానాలిచ్చారు.ఈ స్టడీ సర్కిల్లో సీపీఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ,పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,స్టడీ సర్కిల్ కన్వీనర్ షేక్ బషీరుద్దీన్,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,పలువురు పాలేరు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.






# అనుమతి లేని విద్యాలయం అధికారులు మూసివేత

**పాలేరు ఏప్రిల్ (28) (జనంసాక్షి) :**
అనుమతి లేకుండా గత.కొంత కాలంగా నడుస్తున్న విద్యాలయాన్ని అధికారులు మూసివేశారు. ఖమ్మం జిల్లా తీర్మలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో గత కొంత కాలంగా నడుస్తున్న శ్రీ.రామ విద్యాలయాన్ని అధికారులు తనిఖీ చేసి ప్రభుత్వం అనుమతి లేకుండా నడుస్తున్న ధని ఏం ఇ ఓ .ఏం శ్రీనివాసరావు. ఆద్వర్యంలో అధికారులు మూసివేశారు.

# పెట్రోలు డీజిల్ బ్లాక్ లో అమ్మితే చర్యలు



**చంద్రుగొండ, ఏప్రిల్ 28( జనంసాక్షి):**
పెట్రోల్ డీజిల్ బ్లాకులో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జూలూరుపాడు సర్కిల్ సిఐ లక్ష్మి హెచ్చరించారు. మంగళవారం చంద్రుగొండ పోలీస్ స్టేషన్ సీఐ విలేకరులతో మాట్లాడుతూ పెట్రోలు డీజిల్ కొత్త సృష్టించి ప్రజలను ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బంకుల్లో సైతం రైతులకు వారి వివరాలు అడిగి డీజిల్ పంపిణీ చేయాలని తెలిపారు. పెట్రోల్ డీజిల్ కొరత పేరుతో క్యాన్లకొద్దీ కొనుగోలు చేసి మిగతా వారికి అసౌకర్యం కలిగించద్దన్నారు. అధిక ధరలకు లేదా బ్లాకులో అమ్మినట్టుగా తమ దృష్టికి వస్తే స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ శివరామకృష్ణ పాల్గొన్నారు.

## మధిర పట్టణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన

# సువర్ణ అవకాశాన్ని చేజార్చుకోవద్దు

**సేతు బంధన్ ప్రాజెక్టు క్రింద రైల్వే అండర్ పాస్ డ ఫుట్ ఓవర్ బ్రిడ్జి కు నిధులు మంజూరు చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం..**

**కొండపల్లి శ్రీధర్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు**



**మధిర, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**
దశాబ్దాల కాలంగా మధిర వాసులు ఎదురుచూస్తున్న రైల్వే అండర్పాస్ బ్రిడ్జి మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జికి నిధుల మంజూరు కి కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సంసిద్ధ తను వ్యక్తం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పాలనా పరమైన సాంకేతికపరమైన అనుమతుల కొరకు లేఖ రాయడం స్వాగతించదగిన విషయమని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అయ్యే 38 కోట్ల పది లక్షల రూపాయలలో కేంద్ర ప్రభుత్వం 34 కోట్లను భరించనున్నదని మిగతా నాలుగు కోట్ల 10 లక్షలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మధిరవాసిగా మధిర పట్టణ ప్రజల పక్షాన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి సత్వరమే పాలనాపరమైన అనుమతులు సాంకేతిక అనుమతులు లభించేట్టు చూడాలని మీడియా సమావేశం లో శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరావు, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, నూతక్కి నరసింహరావు, పాపట్ల రమేష్,మినుగు శంకర్,అనుమోలు సురేష్, పగడాల నాగేంద్రబాబు, మణికంత, సోమేశ్వరవు, ఖాజా మియా, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి : 10 మంది అరెస్ట్

**చంద్రుగొండ, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని గుర్వాయగూడెం శివార్లలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ ప్రాంతంలో రహస్యంగా నడుస్తున్న ఈ పేకాట కేంద్రంపై పోలీసులు ఆకస్మికంగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, మరో 9 మంది పరారైనట్లు పోలీసులు తెలిపారు.ఈ దాడిలో రూ.42,460 నగదు, 9 సెల్‌ఫోన్లు, 7 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు.అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఆపదలో మౌనం వద్దు.. భరోసా ఉంది సాహసించండి

**అవగాహన సదస్సులు**

**ఖమ్మం, ఏప్రిల్ 28, (జనంసాక్షి) :**
సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలకు భయం కంటే మౌనమే పెద్ద ఆయుధంగా మారుతోందని, వేధింపులు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా ఎదురుదాడి చేయాలని భరోసా కేంద్రం ఎస్.ఐ ఎస్.డి. షనీనా, సెంటర్ కో-ఆర్డినేటర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. 'ప్రజాపాలన-ప్రగతి పాలన' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలోని ప్రియదర్శిని కళాశాల, టేకులపల్లి మహిళా ప్రాంగణం, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో వారు పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో లోతుగా పాతుకుపోయిన పితృస్వామ్య పోకడలను తుడిచిపెట్టినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పితృస్వామ్య వ్యవస్థ వల్ల తలెత్తుతున్న సామాజిక రుగ్మతలు మహిళల ఎదుగుదలకు ఆటంకంగా మారుతున్నాయని, ముఖ్యంగా బాల్య వివాహాలు చిన్నారుల భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులకు గురైన వారికి అండగా నిలిచేందుకు భరోసా కేంద్రం నిరంతరం శ్రమిస్తుందని, బాధితులకు వైద్య, న్యాయ, కౌన్సిలింగ్ సేవలను ఒకే చోట అందిస్తున్నామని వివరించారు. బాలలపై జరిగే లైంగిక దాడుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతగా వ్యవహరించాలని, ఆకతాయిల వేధింపులు ఉన్నా, అన్యాయం జరిగినా భయం వీడి 100, 181 నెంబర్లకు ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. అలాగే బాలల రక్షణ కోసం 1098, సైబర్ మోసాల నివారణకు 1930 నెంబర్లను ఆశ్రయించాలని కోరారు. ప్రియదర్శిని కళాశాలలో 250 మంది, టేకులపల్లిలో 150 మంది, వైద్య కళాశాలలో 150 మంది విద్యార్థినులు మరియు మహిళలతో జరిగిన ఈ సదస్సుల ద్వారా మొత్తం 550 మంది చైతన్యవంతులయ్యారు.







# ఖమ్మం కలెక్టర్‌కు టీఎన్జీవోస్ స్వాగతం



**ఖమ్మం, ఏప్రిల్ 28, (జనంసాక్షి) :** జిల్లా నూతన కలెక్టర్ దివాకర్ టి.ఎస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా సేవలందించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేయాలని అన్నారు. యూనియన్ నాయకులు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్.జైపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర రమేష్, అస్లాం ఖాన్, లలిత కుమారి, సంయుక్త కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, ఏలూరి కోణార్ హరికృష్ణ, రాధిక రెడ్డి, కల్లూరు యూనిట్ అధ్యక్షుడు కె. పెద్ద పుల్లయ్య, రఘునాథపాలెం యూనిట్ అధ్యక్షుడు ఎం. వీరయ్య, ఈసీ సభ్యురాలు ఎన్. విజయ, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఫజల్, మెడికల్ ఫోరం అధ్యక్షుడు సైదులు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షుడు రాజ్ కుమార్, వెక్కిరాల శ్రీనివాస్, శంకర్, చంద్రశేఖర్, పవన్, వెంకట్ రెడ్డి, కోమలి, అబ్దుల్ రావుఫ్, విజయలక్ష్మి, ఫాతిమా, రమ్య, దేవేందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# బాల్య వివాహాలు జీవితాలను చిదిమేస్తాయి

## చైల్డ్ వెల్ఫేర్ అధికారి అంబేద్కర్

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- బాల్యంలో ఆడపిల్లలకు చేసే వివాహాలు వారి జీవితాలను చిదిమేస్తాయని... తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయస్సులో వివాహాలు చేయడం మానుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా బాల్య వివాహాల నివారణపై విద్యార్థినులకు సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకాధికారి రవీంద్రఠాగూర్, ఎంపీడీవో జమలారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో రేవతిలతో కలిసి మాట్లాడుతూ ఆడపిల్లలు యుక్తవయస్సుకు రాకుండానే చిన్నతనంలో బాల్య వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురుకావడంతో పాటు కుటుంబ పరంగా ఎన్నో సమస్యలు ఎదురవుతాయన్నారు. ఇప్పటి విద్యార్థులే బాల్య వివాహాల పట్ల కలిగే అనర్థాలను, ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులకు వివరించాలని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేయకుండా నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో యదుసింహరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, డీఆర్డీఏ అధికారి నీలేష్, కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్, పంచాయతీ, ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది పాల్గొన్నారు.

# చండూరు నడిబొడ్డున నిరుపయోగంగా గ్రామఖండం భూమి

## కంచె వేసి ఆదాయ మార్గం చూపాలని ప్రజల డిమాండ్



**చండూరు ఏప్రిల్ 28 (జనంసాక్షి)** మున్సిపాలిటీ పరిధిలోని కోట మైసమ్మ గుడి సమీపంలో గ్రామఖండం భూమి గత దశాబ్ద కాలంగా నిరుపయోగంగా పడి ఉంది. గతంలో ఈ స్థలంలోని భవనంలో పోలీస్ స్టేషన్ కొనసాగేది. కాలక్రమంలో భవనం శిథిలావస్థకు చేరడంతో పోలీస్ స్టేషన్‌ను వేరే ప్రాంతానికి తరలించారు. అనంతరం ఆ భవనాన్ని పూర్తిగా నేలమట్టం చేశారు.అయితే అప్పటి నుంచి పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ విలువైన స్థలం ఖాళీగా ఉండిపోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వదిలేస్తే ప్రైవేట్ వ్యక్తుల కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, పాలక వర్గం స్పందించి ఈ స్థలానికి చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి కంచె వేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేలా వాణిజ్య సముదాయం లేదా ఇతర ప్రణాళికలు రూపొందించి స్థలాన్ని సద్వినియోగం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంతర్ముఖ శాంతి కోసం

# ఆధ్యాత్మిక మార్గం

## ❑మానసిక సమతుల్యత ఆత్మ వికాసం కోసం ధ్యానం

## ❑హార్ట్ ఫుల్ నెస్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ


















**మణుగూరు, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** సేవా భావంతో ప్రపంచవ్యాప్తంగా శిక్షణ అందిస్తున్న హార్ట్ ఫుల్ నెస్ సంస్థ లాభాపేక్షలేని, మతాతీత ఆధ్యాత్మిక సంస్థ ఎక్కువ కార్యకలాపాలను వాలంటీర్ ధ్యాన ట్రైనర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ద్వారానే నిర్వహిస్తారు. ధ్యాన శిక్షణ, సత్సంగాలు, కార్యక్రమాలు అన్నీ సేవాభావంతో చేసేవి వీరికి ఎలాంటి జీత భత్యాలుండవు ఎన్నో జన్మల తర్వాత వచ్చిన మానవ జీవితం అనేక సమస్యలతో ఆందోళనతో జీవితం ముగించ కుండా ధ్యాన సాధన ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా కొత్త భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకొనే సువర్ణ అవకాశం కల్పిస్తోంది.హార్ట్ ఫుల్ నెస్ అనేది హృదయాన్ని కేంద్రంగా చేసుకున్న ధ్యాన విధానం. ఇది వ్యక్తి అంతర్ముఖ శాంతి, మానసిక సమతుల్యత, ఆత్మ వికాసం కోసం రూపొందించిన సార్వత్రిక ఆధ్యాత్మిక మార్గం. కులం, మతం, వయస్సు, లింగ భేదం లేకుండా అందరికీ అనుకూలం.

**హార్ట్ ఫుల్ నెస్ అంటే ఏమిటి?**

హార్ట్ ఫుల్ నెస్ అనేది హృదయంపై ధ్యానం ద్వారా మనసులో ఉన్న ఒత్తిడి, భయం, ఆందోళనలను తగ్గించి శాంతి, స్పష్టత, ప్రేమ, వినయం వంటి విలువలను పెంపొందించే సాధన. ఇది కేవలం మనిషికి సంబంధించినది

ఇది మతపరమైన ఆచారం కాదు

ఇది శాస్త్రీయంగా ఆచరణలో పెట్టదగిన ధ్యాన విధానం అంతర్లీనంలో ఉన్న చెడు ఆలోచనలను శుభ్రపరిచి నూతన ఉత్తేజాన్ని ఇచ్చే గొప్ప సాధనం.

**హార్ట్ ఫుల్ నెస్ లో 4 సాధనలు:**

-రిలాక్సేషన్

శరీరాన్ని పూర్తిగా సడలించే సాధన

ఒత్తిడి, అలసట తగ్గుతుంది

ధ్యానానికి మనసు సిద్ధమవుతుంది

**- ధ్యానం**

హృదయంపై కాంతి ఉందని భావిస్తూ ధ్యానం ఆలోచనలు తగ్గి అంతర్గత శాంతి తో పాటు దృష్టి, ఏకాగ్రత పెరుగుతుంది.

**- క్లీనింగ్ :**

రోజంతా మనసులో చేరిన నెగటివ్(చెడు ఆలోచనలన) భావాలను తొలగించే సాధన మానసిక భారాన్ని తగ్గిస్తుంది

భావోద్వేగ సమతుల్యత పెరుగుతుంది.

**- ప్రార్థన :**

నిద్రకు ముందు చేసే సాధన

వినయం, కృతజ్ఞత, ఆత్మ పరిశీలన పెరుగుతాయి అంతర్ముఖ సంబంధాన్ని బలపరుస్తుంది.

**హార్ట్ ఫుల్ నెస్ ప్రత్యేకతలు:**

-ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా ధ్యానం.

-శిక్షణ పొందిన ట్రైనర్లు (వాలంటీర్లు) ద్వారా మార్గదర్శనం.

-మొబైల్ యాప్ ద్వారా సాధన..

-పిల్లలు, పెద్దలు అందరికీ అనుకూలం.

-రోజుకు 20?30 నిమిషాలు సాధన.

పాఠశాల, కళాశాల, ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలు, ,ఆసుపత్రులు, వాణిజ్య కేంద్రాలలో ఉచితంగా ధ్యాన యోగా తరగతులు నిర్వహిస్తున్నారు.

**కలిగే ప్రయోజనాలు:**

మానసిక ఒత్తిడి తగ్గుతుంది

ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది

కోపం, ఆందోళన తగ్గుతాయి

నిర్ణయ సామర్థ్యం మెరుగవుతుంది

నిద్ర నాణ్యత పెరుగుతుంది

వ్యక్తిత్వ వికాసం జరుగుతుంది

విద్యార్థులకు చదువులో ఏకాగ్రత

ఉద్యోగులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్

గృహిణులకు మానసిక ప్రశాంతత

యువతకు విలువలు, దిశ, క్రమ శిక్షణ వృద్ధులకు అంతర్ముఖ శాంతి కలుగుతుంది.

**ఉచిత ధ్యాన శిక్షణ:**

హార్ట్ ఫుల్ నెస్ అనేది హృదయాన్ని కేంద్రంగా చేసుకున్న ధ్యాన విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసే ఆధ్యాత్మిక సంస్థ. ఇది వ్యక్తిగత శాంతి నుంచి సమాజ సంక్షేమం వరకు సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి.బాలకృష్ణ ఆధ్వర్యంలో గత 5 సంవత్సరాలుగా సత్సంగాలు ధ్యాన శిబిరాలు చిన్న పిల్లలకు భగవద్గీత పారాయణం, యువత, మహిళలు వృద్ధులు, విద్యార్థుల కోసం ప్రత్యేక సెషన్లు పాఠశాలలు, కాలేజీల్లో విలువల ఆధారిత శిక్షణ, ప్రభుత్వ ,కార్పొరేట్ స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ధ్యాన శిక్షణ ఇవ్వడం జరుగుతోంది..

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్‌కు కార్యాచరణ సిద్ధం

## యాదాద్రి జిల్లా కార్యాలయంలో బీజేపీ ప్రణాళిక సమావేశం శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపు






**భువనగిరి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 విజయవంతానికి జిల్లా స్థాయిలో కార్యాచరణ రూపొందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం ప్రణాళిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేవైఎం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా శిక్షణ అభియాన్ ఇంచార్జ్ సేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ మండలాల వారీగా నిర్వహించిన శిక్షణ తరగతులను కార్యకర్తలు విజయవంతం చేసినట్లు గుర్తుచేశారు. అదే ఉత్సాహంతో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను కూడా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ తరగతుల ద్వారా యువతలో పార్టీ సిద్ధాంతాలపై అవగాహనతో పాటు జాతీయ భావన పెంపొందుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ శిక్షణ తరగతులు కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని, స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. సమాజం పట్ల బాధ్యతతో పాటు రాజకీయ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇవి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాంద్ పాషాలను జిల్లా పార్టీ తరపున సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురలీధర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పొన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, కాదూరి అచ్చయ్య, చంద మహేందర్, జిల్లా కార్యదర్శులు కమిటీకారి కృష్ణ, లక్ష్మీనారాయణ, మేడి కోటేష్, జిల్లా మీడియా ఇంచార్జ్ ఆకుతోట రామకృష్ణ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధురి, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి





**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నేటి నుండి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల చార్యులు కోరారు. మంగళవారం ఆలయంలో ఉత్సవ పూర్వరంగ కార్యక్రమాలు ప్రారంభించారు. ఉదయం స్వామివారికి ఉత్సవ ఆరంభ స్నపనం 108 కలశములతో అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు. సాయంత్రం ఆలయ ముఖ మండపంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురార్పణ, ధ్వజపట ఆధివాసం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. నేటి ఉదయం అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, గరుడముద్ద, ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఐదు రోజులు జరిగే ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జోనల్ ఇన్చార్జి జ్యోతిరెడ్డి, సభ్యులు బజ్జూరి కృష్ణయ్య, చల్లా శ్రీనివాస్, కరుణాసాగర్ రెడ్డి, చికూరి శ్రీనివాస్, తాటికొండ మంజుల, జ్ఞానకుమారి, వనజ, సరోజ, గుండా శ్రీనివాస్, నాగరాజు, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేద్దాం

## బాలికల విద్యను ప్రోత్సహిద్దాం

### జిల్లా సంక్షేమ అధికారి కే. నరసింహారావు :కిషోర బాలికల ఆరోగ్యం, భద్రత పై అవగాహన





**పెన్ పహాడ్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**

డ్రగ్స్ రహిత సమాజం కొరకు కృషి చేద్దాం, బాలికల విద్యను ప్రోత్సహిద్దామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కే. నరసింహారావు అన్నారు. మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా నిలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మిషన్ వాత్సల్య పథకం క్రింద జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కిషోర బాలికల గర్భధారణ, మాదక ద్రవ్యాల వినియోగం, నిర్మూలన, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, బాలికలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో పాటు జీవిత లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చదువులో అంతరాయం వంటి అంశాలను వివరించారు. అలాగే సమాజంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం యువతపై చూపుతున్న ప్రభావాన్ని వివరించి, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అనుమానాస్పద లింకులు, అపరిచిత వ్యక్తులతో చాటింగ్ వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ బాలికల శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించి, సరైన పోషకాహారం, పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. బాలల హక్కులు, చట్టపరమైన రక్షణల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్పర్సన్ రమణారావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంక్షేమ అధికారి రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ వో చంద్రశేఖర్, సి డబ్ల్యూ సి మెంబర్ ధనమ్మ, ఎంఈఓ రవి, ఎస్ ఓ ఆసియా జబీనా, ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ వి. సోమన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వప్న, హనీఫా, సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి, చైల్డ్ లైన్ వర్కర్ ఉమామహేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు ఊర్మిళాదేవి, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ 2వ వార్డ్‌లో సమస్యలపై స్పందించిన చైర్‌పర్సన్ త్వరిత పరిష్కారానికి హామీ



**మోత్కూర్ ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 2వ వార్డ్‌లో వార్డ్ సందర్శన కార్యక్రమం నిర్వహించగా, స్థానిక సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమా నర్సయ్య మరియు వార్డ్ కౌన్సిలర్ కురిమిళ్ల ప్రమీల ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా వినిపించుకున్నారు. వార్డ్‌లో తాగునీరు, డ్రైనేజ్, వీధి దీపాలు, రోడ్ల పరిస్థితి వంటి సమస్యలను నివాసితులు వివరించగా, వాటిని ప్రాధాన్యతగా తీసుకుని అతి తొందరలో పరిష్కారం చూపిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పాల్గొని, సమస్యలపై వెంటనే చర్యలు తీసుకునే దిశగా సూచనలు అందించారు. స్థానికులు తమ సమస్యలను ప్రత్యక్షంగా అధికారులకు తెలియజేసుకునే అవకాశం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# మంత్రి ఉత్తమ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే సహించం




**కోదాడ,( జనంసాక్షి):**

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పై బీఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి చేసిన విమర్శలను కోదాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం కోదాడలో నిర్వహించిన సమావేశంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాజకీయ ఉనికి కోసమే నరసింహారెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తెలంగాణ భవన్ వేదికగా ఇటువంటి అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. మంత్రిపై చేసిన వ్యాఖ్యలకు నరసింహారెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కోదాడ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోళ్ల ఆనంద్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నాగుల్ పాషా, సయ్యద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముగిసిన జాతీయ ఫార్మసీ సదస్సు

## ఔషధ రంగంలో సరికొత్త ఆవిష్కరణలే లక్ష్యం:ప్రొఫెసర్ దిలీప్ ధవలే



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి):**

ఔషధ తయారీ రంగంలో సరికొత్త హైబ్రిడ్ డ్రగ్స్ ఆవిష్కరణ దిశగా పరిశోధనలు సాగాలని సావిత్రిబాయి పూలే పుణే యూనివర్సిటీ ప్రొఫెసర్ దిలీప్ దత్తాత్రయ్ ధవలే అన్నారు. మండలంలోని దేశ్‌ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో అనుసంధాన్ జాతీయ పరిశోధన ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ఆర్థిక సహకారంతో నిర్వహించిన రెండ్రోజుల జాతీయ ఫార్మసీ సదస్సు మంగళవారం ముగిసింది. 'స్పిరో – ట్రైజోల్ ఇమినో షుగర్స్' అంశంపై ప్రసంగించిన ఆయన, భవిష్యత్తులో ప్రభావవంతమైన మందుల తయారికి ఈ పరిశోధనలు ఉపయోగపడతాయని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు డి.బి. రామచారి, వై. శ్రీనివాసరావు కూడా విద్యార్థులకు ఫార్మాస్యూటికల్ పరిశోధనలపై అవగాహన కల్పించారు. పేపర్ ప్రజంటేషన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి



**సూర్యాపేట(జనంసాక్షి):** దేశంలోనే అతిపెద్ద యూనియన్ అయిన టీయూడబ్ల్యూజె ఐజేయు సభ్యత్వం సేకరణలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఆ సంఘ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజె ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అతిపెద్ద యూనియన్ టీయూడబ్ల్యూజె ఐజేయు అని అన్నారు.తమ సంఘం జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వానికి జర్నలిస్టులకు మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమి చైర్మన్ గా యూనియన్ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి కొనసాగించడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాల విషయంలో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కూడా కలిసి మాట్లాడటం జరిగిందని అన్నారు.జిల్లాలో యూనియన్ ను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూనే దరఖాస్తు చేసుకున్న వారికి అక్రిడిటేషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పిఆర్ఓ మారబోయిన మధుసూదన్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన వెంకటయ్య, తల్లాడ చందన్, వల్లపట్ల రవి మల్లేష్, దేవరశెట్టి వేణుమాధవ్, గుడిపూడి రామకృష్ణ, కొండ్లె కృష్ణయ్య, ఉయ్యాల నర్సయ్య, రామకృష్ణ, రషీద్, తండు వెంకటేష్, కంచర్ల సురేందర్, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, వేణు, నాగరాజు, మర్రెడ్డి, జహీర్, అహ్మద్ పాషా, శంకర్, రవియాదవ్, మేడిగ శ్రీనివాస్, జనార్ధన్, సాయి, జనార్ధన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయపొలం సందర్శన



**రాజాపేట ఏప్రిల్ 28(జనంసాక్షి):** రాజాపేట చెందిన స్వరన్ పాల్ సింగ్ సేంద్రియ వ్యవసాయ పొలాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి పి వెంకటరమణారెడ్డి సందర్శించారు. రైతు పండిస్తున్నటు వంటి సమగ్ర సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతు ద్వారా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే రోజులలో అందరూ రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని రైతు చేస్తున్నటువంటి పనిని సంతృప్తి వ్యక్తం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల వ్యవసాయ అధికారిని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహానికి బీర్ల అనిత సాయం



**రాజాపేట ఏప్రిల్ 28( జనంసాక్షి):** రాజాపేట మండల కేంద్రానికి చెందిన చింతల ఎల్లమ్మ రాజుల కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, ఏప్రిల్ 28 (జనం సాక్షి)**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచే లక్ష్యంతో సబ్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒక ఎకరం స్థలంలో,నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో, ఆరు కిలోమీటర్ల వరకు విద్యుత్ సరఫరాను అందించనున్నట్లు తెలిపారు. రైతులకు గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించడం కోసం కొత్త సబ్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతులు గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గంధమల్ల, తిరుమలాపురం, తుర్కపల్లి , ములకలపల్లి గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, సర్పంచులు బొత్త రాములు , రాగుల లక్ష్మి సొన్నాయిల రఘు ,సోమల వెంకటేశం ,రాజారాం నాయక్ ,విద్యుత్ శాఖ ఎస్సీ సురేష్, డి ఈ లు సుధీర్ కుమార్, వెంకటేశ్వర్లు ,ఏడీఈలు శ్రీనివాసులు, రవీందర్ ,ఏ ఈ బిక్షపతి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకటేశం, నాయకులు దేవరుప్పల ఐలయ్య, ,డొంకెన్ వెంకటేష్ యాదవ్, పనిగట్ల సుదర్శన్, రామగౌని వెంకటేష్ యాదవ్,దొమ్మాట బాబు, వీరన్న, జింకల ఎల్లేష్ యాదవ్, ఆర్ఐ రఘురామారావు, పాల్గొన్నారు.

# ఉదయ్ గౌడ్ ను పరామర్శించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య



**మోటకొండూరు,ఏప్రిల్ 28 (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పంతంగి ఉదయ్ కిరణ్ గౌడ్ తాత పంతంగి మస్తాన్ గౌడ్ ఇటీవల మృతి చెందగా మస్తాన్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య. అనంతరం ఉదయ్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిర్లా శంకర్, మండల అధ్యక్షుడు గంగాపురం మల్లేశం, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, కంకల ఎలేందర్, బాల్ద వెంకటేష్ , వంగాల మహేందర్ గౌడ్, భూమండలి ఇస్తారి, వంగాల మల్లేష్ గౌడ్, కొల్లూరు యాదగిరి, లోడే మల్లేష్, సీసా రాములు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో బెల్ట్ షాపుల రాజ్యం

## అర్ధరాత్రి దాటినా ఆగని మద్యం దందా





**మర్రిగూడ ఏప్రిల్ 28(జనంసాక్షి)**
మర్రిగూడ మండల కేంద్రంలో ప్రస్తుతం చట్టం కంటే బెల్ట్ షాపుల నిర్వాహకుల మాటే చెల్లుబాటు అవుతోంది. నిబంధనల ప్రకారం రాత్రి వేళ వైన్స్ షాపులు మూతపడి ఉన్నప్పటికి, ఇక్కడ మాత్రం తెల్లవార్లూ మద్యం ఏరులై పారుతోంది. గల్లీ గల్లీలో వెలిసిన ఈ అక్రమ బెల్టు కేంద్రాలు మర్రిగూడను “మద్యం అడ్డా”గా మార్చేశాయి. ప్రధానంగా కూలీలు, యువత లక్ష్యంగా సాగుతున్న ఈ దందా వల్ల, రాత్రిపూట సైతం మండల కేంద్రం లిక్కర్ గూడెంగా మారుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా అక్రమ విక్రయాలు, యథేచ్ఛగా సాగుతుండటంతో సామాన్య ప్రజలు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు.

**వైన్స్‌లు మూసినా యథేచ్ఛగా అమ్మకాలు -**
లైసెన్స్‌డ్ వైన్స్ షాపులు మూతపడిన క్షణం నుండే, బెల్ట్ షాపుల అసలు ఆట మొదలవుతోంది. సాధారణ ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తూ, ఎటువంటి భయం లేకుండా మద్యం విక్రయిస్తున్నారు. దీని ప్రభావం గ్రామీణ ముఖ చిత్రంపై దారుణంగా కనిపిస్తోంది. మద్యం మత్తులో ఉదయం తూలుతూ మందుబాబులు ప్రధాన రహదారులపై, మురుగు కాలువల పక్కన స్పృహతప్పి పడిపోతున్న దృశ్యాలు నిత్యకృత్యమయ్యాయి. స్కూలుకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే మహిళలు ఇలా రోడ్లపై పడి ఉన్న, వారిని చూస్తూ అసహనానికి గురవుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వీరంగం చేస్తున్నా అడిగే నాథుడే కరువయ్యారు.

**ఎమ్మెల్యే ఆశయానికి తూట్లు - అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరి**
మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, యువత సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం దందాను అరికట్టాలని, యువత మద్యానికి బానిస కాకుండా చూడాలని, ఆయన పలు సందర్భాల్లో అధికారులకు దిశానిర్దేశం చేశారు. అయితే, మర్రిగూడలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే కొందరు అధికారులు, బెల్ట్ షాపుల నిర్వాహకులు కుమ్మక్కై, ఎమ్మెల్యే ఆశయాలకు తూట్లు పొడుస్తున్నట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయిలో ఇంత దారుణం జరుగుతున్నా ఎక్సైజ్, పోలీస్ యంత్రాంగం చూసీ చూడనట్లు వ్యవహరించడం వెనుక మతలబు, ఏంటో అర్థం కావడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

**తక్షణ దాడులు చేపట్టాలని మహిళా సంఘాల డిమాండ్**
బెల్ట్ షాపుల కారణంగా నిరుపేద కుటుంబాలు వీధిన పడుతుండటంతో, మహిళా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కష్టపడి సంపాదించిన డబ్బంతా బెల్ట్ షాపుల పాలవుతోందని, ఇళ్లలో నిత్యం గొడవలు జరుగుతున్నాయని వారు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు, పోలీసులు స్పందించి తక్షణమే మండలంలోని ప్రతి అక్రమ కేంద్రాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఈ మద్యం మాఫియాకు చెక్ పెట్టకపోతే, మహిళా లోకం రోడ్డెక్కక తప్పదని హెచ్చరిస్తున్నారు. తక్షణమే ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలు పరిష్కరించాలి

❑సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య

❑ప్రజా సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా,తహసిల్దార్ కు వినతి



**రామన్నపేట, ఏప్రిల్ 28 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి గ్రామాలపై కేంద్రీకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా గ్రామీణ సమస్యల అధ్యయనంలో భాగంగా సిపిఎం పోరుయాత్రలో వచ్చిన ప్రజా సమస్యలను జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలు తీవ్రంగా పేరుకుపోయాయని అధికార యంత్రాంగం అత్యంత బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎండాకాలం తీవ్రత పెరగడంతో బోర్లు అడుగంటి మంచినీటి సమస్య గ్రామాల్లో విలయ తాండవం చేస్తుందని, సమస్య పరిష్కారం దిశగా అధికారులు ముందుకు పోవడం లేదని, నిధులు లేక పారిశుద్ధ్యం పడకేసిందని, ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీలకు ముఖం ఫోటో హాజరు పడకపోవడంతో పొద్దంతా పనిచేసి కూలీ లేకుండా పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఐకెపి కేంద్రాల్లో రైతులు ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటికీ కాంటాలు ప్రారంభం కాకపోవడంతో వడ్ల కొనుగోలు కాక రైతులు ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. రామన్నపేట నుండి అమ్మనబోలు మరియు కక్కిరేణి ప్రధాన రోడ్లు గుంతల మయంగా మారి ప్రయాణాలు నరక కోపంగా మారుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి నూతనంగా ఆసరా పెన్షన్ లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా రెండవ దశ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు,రేషన్ కార్డులు అంది ఇవ్వాలని గ్రామాలపై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్,గాదె నరేందర్ తొలుపునూరి శ్రీనివాస్, మునికుంట్ల లెనిన్, మేడి ముకుంద, శానగొండ రామచంద్రం,పల్లె సత్యం, బోల్ల వెంకన్న, బావండ్లపల్లి సత్యం, గుణగంటి మల్లేశం, తాడూరి కృష్ణ, తరిగొప్పుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా చెన్న స్వాతి మహేష్

**కమిషనర్‌కు ఎంపిక పత్రం అందజేత, వార్డు సమస్యల పరిష్కారానికి వినతి**



**భువనగిరి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

భువనగిరి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరఫున 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఫ్లోర్ లీడర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ శాసనసభ్యులు, భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ఎంపిక పత్రాన్ని అందజేశారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చెన్న స్వాతి మహేష్, నాకోటి నాగేష్, చీమల రాజు, ఏలే భువనేశ్వరి శివ, మాజీ కౌన్సిలర్ కుశంగల ఎల్లెమ్మ రాజు, కడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి..శ్రావణ కుమారి



**చింతపల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి అన్నారు.చింతపల్లి మండలం నెల్వలపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతుల అవగాహన కొరకు రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మండల వ్యవసాయాధికారి శ్రావణ కుమారి మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించుకోవడం గురించి, నేలతల్లి ఆరోగ్యం కాపాడడం గురించి, అవసరం మేరకే రసాయనాలు వినియోగించడం పై మరియు పంట మార్పిడి పాటించి, సుస్థిర ఆదాయాన్ని పొందడం పై అవగాహన కల్పించారు. రైతులు పంటల సాగులో ఎదురయ్యే సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకు వెళ్లి అనుమానాలను నివృతి చేసుకోవాలని సూచించారు.శాస్త్రవేత్తలు తెలిపిన విధంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం, ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి వాటిని పాటించాలని వివరించారు.ఈ కార్యక్రమం లో దేవరకొండ వ్యవసాయాధికారి శ్రీమతి ఎమ్ హేమలత, సర్పంచ్, ఏ.నాగేశ్వరి ,ఉప్పరపల్లి సర్పంచ్ ఎం. వెంకయ్య ,నాగభూషణం ,విస్తరణ అధికారి కుమారి ప్రియాంక, రైతులు పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు...



# యువతకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత

**సూర్యాపేట (జనంసాక్షి):** భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ పదవుల్లో యువతకు మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామని యూత్ కాంగ్రెస్ స్టేట్ ఇంచార్జ్ భవ్య పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.పార్టీ బలోపేతానికి యువత కీలక శక్తిగా నిలుస్తుందని తెలిపారు.యువతకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని, ఈ అంశాన్ని ఉన్నత స్థాయి నాయకత్వం ముందు ప్రస్తావిస్తామని తెలిపారు.యువతలో ఉన్న ఉత్సాహం, ఆలోచనశక్తి, నాయకత్వ లక్షణాలు పార్టీని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్ మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సహకారాలు యూత్ కాంగ్రెస్ ఉంటాయని అన్నారు.రాబోయే ఎన్నికల్లో యువ శక్తిని సమన్వయం చేసి పార్టీ విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పొన్నం తరుణ్, జిల్లా ఇన్చార్జీలు సురేష్, రమ్యకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య, కుక్కడప్పు మహేష్, జావిద్ బేగ్, బొడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తలు చెప్పిన మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలి

**మునుగోడు ఏప్రిల్ 28 (జనంసాక్షి)**

రైతులు వానకాలం పంట సాగుకు సన్నద్ధం కావాలని శాస్త్రవేత్తలు చెప్పిన మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రామకృష్ణ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వాన కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, యజమాన్య పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, పంటల్లో వచ్చే చీడ పీడల నివారణ, సమస్యాత్మక నెలల యజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అలాగే అధిక సాంద్రత పత్తి వాటి యొక్క లాభాల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి పద్మజ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేలా సేంద్రియ వ్యవసాయం చేయాలని తెలిపారు. పంట మార్పిడి, పురుగు మందుల పిచికారి విధానం గురించి, ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సాయి ప్రియ, ఏడిఏ వేణుగోపాల్, ఏఈఓ లు నిఖిల్, వహీద్, వెంకటేష్, నేతాజీ, హార్టికల్చర్ అధికారి విద్యాసాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్ట పరిరక్షణకు ఉద్యమిద్దాం

**చిలుకూరు,ఏప్రిల్ 28(జనంసాక్షి):** మండలంలోని బేతవోలు గ్రామ రైతు వేదికలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ ఏడవ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వామపక్షాలు ఉద్యమాలు చేసి పోరాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ చట్టాన్ని కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ రద్దుచేసి వి బి జి రాంజీ అనే పేరుతో పథకాన్ని తెచ్చారని ఆయన విమర్శించారు. పేదలకు వరం లాంటి ఈ పథకం పేదలకు వ్యతిరేకమైందని అన్నారు. ఈ దేశంలో ఉన్న కార్మికులను, వ్యవసాయ కార్మికులను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉపాధి పని ప్రదేశంలో పనిచేస్తున్న కూలీలకు రెండుసార్లు ఫోటో వల్ల తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని ఆన్లైన్ ఫోటో పద్ధతిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యూపీ వన్ ప్రభుత్వంలో కమ్యూనిస్టులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ సర్కారు మళ్లీ పునర్ధించకుంటే మోడీ గద్దె దిగేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులుగా గట్టు లింగయ్య, నారసాని వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, నడిగూడెం మండల కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, కొండాపురం గ్రామ సర్పంచ్ కత్తి బాబు, కొండాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ లింగం మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు గద్దపాటి నాగమణి,సిఐటియు మండల కన్వీనర్ గద్దపాటి కిరణ్, సుందరయ్య, మాతంగి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరానగర్‌లో నూతన వాటర్ ట్యాంకుకు శంకుస్థాపన

**◆ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో పట్టణంలో నీటి సమస్య లేకుండా చర్యలు**

**◆మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల వెంకటేశ్వర్లు**



**భువనగిరి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** భువనగిరి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పురపాలక సంఘం వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం 22వ వార్డు పరిధిలోని ఇందిరానగర్‌లో నూతన వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో భువనగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నా యని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో పురపాలక సంఘం కట్టుబడి పని చేస్తోందన్నారు. 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ మాట్లాడుతూ వార్డు ప్రజల తరపున ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరానగర్ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా వాటర్ ట్యాంకు నిర్మాణం ఎంతో ఉపయోగపడు తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సురేష్, చక్రపాణి, యాదగిరి, జాలింగం శివ, మనీష్, వరుణ్, ఉమా మహేష్, భారతి, దినేష్, మహేందర్, మని, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# మన సమాజాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత

**మాదకద్రవ్యాలను గంజాయి డ్రగ్స్ ను నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది:ఎస్ఐ రవీందర్**




**నేరేడుచర్ల (జనంసాక్షి)** మాదక ద్రవ్యాలు గంజాయి డ్రగ్స్ బారి నుండి మన పిల్లలను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న ఐదవ అంశం పిల్లల భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిర్మూలించి వాటి భారీ నుండి మన పిల్లలను మన సమాజాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత అని తెలియజేశారు. డ్రగ్స్ వినియోగించడం వల్ల యువత జీవితం నాశనం అవుతుందని అనారోగ్యాల పాలవుతారని జీవితం అర్ధంతరంగా ముగుస్తుందని తెలియజేశారు. మాదకద్రవ్యాలను గంజాయి లాంటి డ్రగ్స్ ను నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని దీనికి సంబంధించిన సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని తెలియజేశారు.

# పేదల ఇండ్ల స్థలాల కోసం సీపీఎం ధర్నా

**◆700 సర్వే నెంబర్ల భూమిని చదును చేసి పేదలకు ప్లాట్లు ఇవ్వాలి**

**◆ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్**

**భువనగిరి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** పట్టణంలోని 700 సర్వే నెంబర్ల భూమిని తక్షణమే చదును చేసి అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళ వారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్డీఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా అనురాధ మాట్లాడుతూ సీపీఎం చేపట్టిన 'పోరుబాట' కార్యక్రమంలో భాగం గా పట్టణంలోని ప్రతి ఇంటికీ తిరిగి ప్రజా సమస్యలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత సమస్యలతో పాటు మౌలిక వసతుల కొరతపై సమగ్రంగా వివరాలు సేకరించా మని పేర్కొన్నారు. వాటి పరిష్కారానికే ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. పట్టణంలోని 700 సర్వే నెంబర్ల భూమిని గతంలో పేదలకు కేటాయించినప్పటికీ, సం వత్సరాలు గడుస్తున్నా స్థలాలు అందించక పోవడంతో అనేక కుటుంబాలు అద్దె ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత శాసనసభ ఎన్నికల సమయం లో అర్హులైన పేదలంద రికీ ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు చేయడం లో విఫలమైందన్నారు. వెంటనే అర్హులైన వారందరికీ ఇళ్లు, స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే, పెన్షన్లు అందక వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన అందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని 35 వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ వంటి మౌలిక వసతులు లేవని, ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసి మెరుగైన వైద్య సేవలు అందించేలా స్థాయిని పెంచాలని ఆమె కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే, భవిష్యత్తులో ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కార్యవర్గ సభ్యులు గంధమల మాతయ్య, బండెల ఎల్లయ్య, వనం రాజు, నాయకులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, చింతల శివ, కొత్త లలిత, ఈర్ల రాహుల్, వెంకటేష్, రియాజ్, తాళ్లపల్లి శివ, మన్నె రాజు, కన్నబోయిన అరుణ, ఇక్కుర్తి కళావతి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# కిషోర్ బాలికల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం




**మాదుగుల పల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి)** ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో సెర్ప్ , ఐసిడిసి సంయుక్త ఆధ్వర్యంలో కిషోర్ బాలికల అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు సమ భావన సంఘాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వంశీధర్ ముఖ్య అతిథిగా, సర్పంచ్ ఆరూరి నరేష్ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ 14 నుండి 18 సంవత్సరాల వయస్సు బాలికల జీవితంలో అత్యంత కీలక దశగా పేర్కొన్నారు ఈ వయస్సులో శారీరక, మానసిక మార్పులు ఎక్కువగా ఉంటాయని, తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ముఖ్యంగా మొబైల్ ఫోన్ వినియోగాన్ని నియంత్రించకపోతే చెడు అలవాట్లకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎంపీడీవో వంశీధర్ మాట్లాడుతూ బాలికలతో తల్లిదండ్రులు ప్రతిరోజూ సమయం గడపాలని, వారి ప్రవర్తనను గమనిస్తూ ప్రేమతో మార్గనిర్దేశం చేయాలని సూచించారు బాల్యవివాహాలు చేయకూడదని, వాటి వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక నష్టాలపై అవగాహన కల్పించారు వైద్యుడు డాక్టర్ రవి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లలకు సరైన పోషణ, ఆరోగ్య సంరక్షణ అవసరమని తెలిపారు ఐసిడిసి సూపర్వైజర్లు లక్ష్మి, నాగమణి, సీసీ రమణ మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలికలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి భావాలను అర్థం చేసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ భవనంతో పాటు ఉపాధి హామీ పనులు జరుగుతున్న చెరువు కట్ట వద్ద కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు, వారి తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, సంఘబంధం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ



**నేరేడుచర్ల (జనంసాక్షి )** మండలంలో పుల్లంబండ తండ గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఎండ తీవ్రత నుండి ఇబ్బంది కలగకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి, సర్పంచ్ బానోతు మంగమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, మండల పంచాయతీ అధికారి నాగరాజు, ఏపీఓ శేఖర్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు..

## ఎల్.ఎల్.బి విద్యార్థికి ఎన్నారై నాగులవంచ సందీప్ రావు

# ఆర్థిక సహాయం



**గుర్రంపోడు, ఏప్రిల్ 28, (జనంసాక్షి):** ఉన్నత చదువులు చదవాలనే పట్టుదల కలిగిన పేద విద్యార్థులకు ఎన్నారై నాగులవంచ సందీప్ రావు అండగా నిలిచారు. మండలంలోని చేపూర్ గ్రామానికి చెందిన సంకటి అంబేద్కర్ అనే విద్యార్థి సిద్దిపేటలోని వినాయక లా కాలేజీలో ఎల్.ఎల్.బి అభ్యసించడానికి సందీప్ రావు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. సందీప్ రావు పంపిన ఈ నగదును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు విద్యార్థికి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ.. విదేశాల్లో స్థిరపడినా పుట్టిన గడ్డపై మమకారంతో సందీప్ రావు విద్యార్థుల భవిష్యత్తు కోసం తోడ్పాటు అందించడం అభినందనీయమని కొనియాడారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థిని దీవించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, రాంబాబు, బలరాము, కుందారపు యాదగిరి, బాషపాక యాదయ్య, ఖాసీం, నాగులవంచ శ్రీనివాసరావు, సిరాజు మరియు ఇతర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.